


కలం
# నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 30 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 357 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



పాత బస్తీలో జోరుగా
## రంజాన్ షాపింగ్
2

## కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన



### వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ సిద్ధమే
### ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం రేవంత్

కొడంగల్, మార్చి 29(నిఘా న్యూస్): తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని ..మిగతా 2లో

## రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం



### ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం
### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మార్చి 29(నిఘా న్యూస్): విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సీఎం రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో



## పదివేలు దాటనున్న భూకంపం మృతులు

### అమెరికన్ నిపుణుల బృందం అంచనా
### మయన్మార్‌లో వరుస భూకంపాలు
### భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
### ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య
### ఆపరేషన్ బ్రహ్మ కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రి

న్యూఢిల్లీ మార్చి29 (నిఘా న్యూస్):: మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికి పోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో ..మిగతా 2లో

## కాంగ్రెస్ గ్యారెంటీలకు...
# నిధులు మేం ఇవ్వాలా!

### రాజకీయాలను డబ్బు సంపాదించే కంపెనీలుగా భావిస్తున్న కాంగ్రెస్ డిఎంకె



బిజెపిలో నడ్డా తర్వాత అధ్యక్షుడు ఎవరనేది దేవుడు కూడా చెప్పలేడు

అదే కాంగ్రెస్‌లో రాహుల్, ప్రియాంక సోనియా పేర్లను చెప్పవచ్చు

### మేం ఇచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత మాది
### హిందీ పేరుతో పొలిటికల్ స్టంట్ వేస్తున్న సీఎం స్టాలిన్
### డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు
### డీ లిమిటేషన్ పేరుతో తమిళనాడు సీఎం ఎన్నికల స్టంట్
### హిందీని ఏ రాష్ట్రం పైనా బలవంతంగా రుద్దడం లేదు
### అన్ని రాష్ట్రాల మాతృభాషలను బీజేపీ గౌరవిస్తుంది

న్యూఢిల్లీ మార్చ్ 29 (నిఘా న్యూస్):: రాష్ట్రాల్లోని ఇతర పార్టీ ప్రభుత్వాలు ప్రజలకు గ్యారంటీలు ఇచ్చి వాటికి నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తే ఎలా అని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మేం ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాదేనన్నారు. శనివారం ఓ ఎలక్ట్రానిక్ మీడియా కాంక్లేవ్ లో మాట్లాడిన ఆయన పలు కీలక అంశాలపై స్పందించారు. బీజేపీ అంటే ఇతర రాజకీయ పార్టీలు భయపడుతున్నాయని అందుకే దేశాన్ని ముక్కలు చేయాలని ఏకమవుతున్నాయని ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని ఈ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ ప్రయోజనాల కోసమే యాంటీ హిందీ పేరుతో పొలిటికల్ స్టంట్ వేస్తున్నారని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. త్రిభాషా సూత్రం కాంగ్రెస్ హయాంలో రూపొందింది. మేము వచ్చాక 2022లో కొత్త విద్యావిధానం తీసుకువచ్చారు. తమిళనాడుకు చెందిన కస్తూరి రంగరాజన్ నేతృత్వంలో కొత్త విద్యావిధానం తీసుకొస్తే ..మిగతా 2లో



ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా
## రోడ్ల నిర్మాణాలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, మార్చి 29(నిఘా న్యూస్): హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అను గుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట భూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ ..మిగతా 2లో



## నేటి నుండి సన్నబియ్యం షురూ

### సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం
### దేశంలోనీ తెలంగాణలో మాత్రమే పంపిణీ
### సన్నబియ్యంతో సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
2

వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతున్న
## దండకారణ్యం



### 17 మంది మావోయిస్టుల హతం
### మృతుల్లో 25 లక్షల రివార్డు గలిగిన దర్భ డివిజన్ కమిటీ మెంబెర్ జగదీష్

చింతూరు మార్చి 29 (నిఘా న్యూస్):: వరుస ఎన్కౌంటర్లతో దండకారణ్యం దద్దరిల్లుతోంది. చతిస్గడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా ఎదురు కాల్పుల్లో శనివారం ఉదయం నుండి మావోయిస్టులకు, జవాన్లకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 17 మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో 25 లక్షల రివార్డు కలిగిన దర్బా డివిజన్ కమిటీ సభ్యులు జగదీష్ ఉన్నారు. ఎదురు ..మిగతా 2లో

హిమాచల్ నుంచి
## తెలంగాణకు విద్యుత్



### సీఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ
### నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి

సిమ్లా మార్చి 29 (నిఘా న్యూస్):: తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ ..మిగతా 2లో



## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా

### జీతాలు ఇవ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
### ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
### భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
### ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం
### ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు
### విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
2

# నా చుట్టూ తిరిగితే పదవులు రావు

### యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్
### తెలుగుదేశం ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి



అమరావతి మార్చి 29(నిఘా న్యూస్): ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని, టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్ తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా,లేదంటే తాట తీస్తానని ..మిగతా 2లో

రెడ్‌బుక్ పేరు వింటేనే...
## వైసీపీ నేతలకు గుండె నొప్పి

### క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్ మనది
### కామెడీ పీసులకు భయపడతామా : మంత్రి లోకేష్

మంగళగిరి మార్చ్ 29 (నిఘా న్యూస్): వైసీపీ నాయకులు రెడ్‌బుక్ పేరు వింటేనే జంకుతున్నారని మాజీ మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావవేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ రెడ్‌బుక్ పేరు వింటనే కొందరికి గుండెపోటు వస్తుందని, కొంతమంది బాత్‌రూమ్‌లో పడి చెయ్యి విరగ్గొట్టుకుంటున్నారంటూ మాజీ మంత్రులు కొడాలి నాని, పెద్దిరెడ్డి రాం చంద్రారెడ్డిలపై వ్యంగ్యాస్త్రాలు సంధించా రు. అర్థమైందా ..మిగతా 2లో





## నా చుట్టూ తిరిగితే పదవులు రావు

మొదటి పేజీ తరువాయి...

హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉ ఒడదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడిరచారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి – బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉ ఒదన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని, టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడిరచారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ%ఎ%డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ–డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీడీపీ అని పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీడీపీ అని. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ–డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ– విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. 43వ ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో పండగవాతావరణం నెలకొంది.

## పాత బస్తీలో జోరుగా రంజాన్ షాపింగ్

హైదరాబాద్ మార్చి 29(నిఘా న్యూస్): ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినంసందర్భంగా హైదరాబాద్ మార్కెట్లు కళకళలాడాయి. గత వారం పదిరోజులుగా హైదరాబాద్ మార్కెట్లు రాత్రిళ్లు కళకళలాడాయి. వెలుగులు విరజిమ్ము కాంతుల్లో పండగ సందడి నెలకొంది. ఇలా కొనుగోళ్లతో హైదరాబాద్ మార్కెట్లు కళకలలాడాయి. అర్థరాత్రి వరకూ దీపాల వెలుగులో పాతబస్తీ పులకించింది. పండుగ షాపింగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. అర్ధరాత్రి దాటాక నగరంలో మార్కెట్లు జనరద్దీతో కిటకిటలాడాయి. పండుగకు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో చార్మినార్ పరిసరాలలో బట్టలు, చెప్పులు ఇతర వస్తువులు చౌకగా లభిస్తుండడంతో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో పాతబస్తీలోని మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. వ్యాపారులు కొనుగోలు దారులను ఆకర్శించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. రంజాన్ పండుగ సందడితో ముస్లిం సోదరుల కొనుగోళ్ళతో చార్మినార్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. పాతబస్తీలోని ప్రతి బస్తీ, ప్రతి వాడలో ఇదే పరిస్థితి. అఫ్జల్‌గంజ్ నుంచి బార్కస్ వరకు ప్రధాన రహదారులలో ఉండే దుకాణాలే కాకుండా గల్లీల్లో ఉండే చిన్నచిన్న దుకాణాలు కూడా రద్దీగానే మారుతున్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఇంకా ఎక్కువగా కొనుగోళ్ళు పెరుగుతుండడం, తెల్లవారు జామున 4గంటల సమయంలో కూడా దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉ ఒడడం విశేషం. సహజంగా పాతబస్తీలో ప్రజల అలవాట్లు, సంస్కృతి విభిన్నంగా ఉంటుంది. పెళ్ళిళ్లు, శుభకార్యాలు, షాపింగ్‌లు ఏవైనాసరే ఇక్కడ రాత్రిపూటే మొదలవుతాయి. ఇది తరతరాలుగా వస్తున్న పాతబస్తీ సంస్కృతి. పురుషులు పగటిపూట ఉ ద్యోగాలు, వ్యాపారాలు చేసుకొని సాయంత్రం ఇంటికి చేరుకుంటాయి. మహిళలు పగలు ఇంటి పనులు చూసుకొని సాయంత్రం ఇఫ్తార్ ముగించుకుని తీరిగ్గా షాపింగ్‌కు బయలుదేరి తెల్లవారుజాము వరకు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుంటారు. రాత్రిపూట షాపింగ్ మధురానుభూతులను మిగులుస్తుందని చెబుతారు. పండుగకు ధరించే వస్త్రాలతోపాటు, పాదరక్షలు, అత్తర్లు, పండుగ రోజు తయారు చేసే సేమియా, డ్రైఫ్రూట్స్, పండుగ పూట ఇంటికి వచ్చే అతిథుల మనసును గెల్చుకునేందుకు అందమైన గృహాలంకరణ వస్తువుల కొనుగోళ్ళు జోరుగా సాగుతున్నాయి. పాతబస్తీనుంచే కాకుండా నగరం నలుమూలల నుంచి కొనుగోలుదారులు తరలివస్తుండడంతో చార్మినార్ పరిసర ప్రాంతాలన్నీ ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోతున్నాయి. మధ్యాహ్నం 11 గంటల నుంచి తెల్లవారుజాము వరకు దుకాణాలన్నీ తెరిచే వుంటున్నాయి. చార్మినార్, లాడ్‌బజార్, మదీన, గుల్జార్ హౌజ్‌లలోని వందలాది షోరూమ్‌లలో అన్నిరకాల వస్తువులు లభ్యమవుతున్నాయి. దీంతో అన్నిరకాల దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి కనిపిస్తు న్నాయి. చార్మినార్ పరిసరాలలో అడుగడుగునా తాత్కాలిక దుకాణాలు వెలిశాయి. మామూలు రోజుల్లో ఇతర వ్యాపారాలు చేసుకునేవారు కూడా రంజాన్ మాసంలో రోడ్డు పక్కన రెండు టేబుళ్ళు వేసుకొని ఏదో ఒక వస్తువును అమ్ముతున్నారు.

## రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం

మొదటి పేజీ తరువాయి...

ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విపక్షనేత మాజీ సీఎం కెసిఆర్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలకు... నిధులు మేం ఇవ్వాలా!

మొదటి పేజీ తరువాయి...

ఇన్నేళ్ల తర్వాత స్టాలిన్ కు కొత్త విద్యావిధానం గుర్తుకు వచ్చిందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంపై హిందీని బలవంతంగా రుద్దుతున్నారనే వాదనను కిషన్ రెడ్డి ఖండించారు. బీజేపీ ఏ భాషను నిర్లక్ష్యం చేయదు. మేము అన్ని మాతృ భాషలను గౌరవిస్తామమన్నారు. ప్రధాని మోడీ ఏ రాష్ట్రాన్ని సందర్శించినా స్థానిక భాషలోనే ప్రజలను పలకరిస్తారు. ఇది ప్రతి ప్రాంతీయ భాషకు ఆయన ఇచ్చే గౌరవాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. మోడీ నాయకత్వంలో గత 10 సంవత్సరాలలో తమిళనాడు, కర్ణాటక, కేరళలోని ఏ వ్యక్తిని హిందీ నేర్చుకోమని బలవంతం చేయలేదని చెప్పారు. తదుపరి అధ్యక్షుడు ఎవరనేదానిపై ఇతర పార్టీల్లో తదుపరి అధ్యక్షుడు ఎవరో చెప్పొచ్చు కానీ బీజేపీలో అలా కాదన్నారు. జేపీ నడ్డా తర్వాత అధ్యక్షుడు ఎవరో దేవుడు కూడా చెప్పలేడు అన్నారు. కాంగ్రెస్ లో అయితే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆ తర్వాత ప్రియాంక గాంధీ ఆ తర్వాత ఆమె పిల్లలు ఉంటారని ఆరోపించారు. నలభై సంవత్సరాల క్రితం ప్రజలు బీజేపీ ఒక పార్టీ కూడా కాదని చెప్పుకునేవారు. కానీ నేడు ప్రజలు మమ్మల్ని విశ్వసించడం వల్ల మేము అధికారంలో ఉ న్నామమన్నారు. కాంగ్రెస్, డీఎంకే ఇతర కుటుంబ పార్టీలు రాజకీయాలను డబ్బు సంపాదించడానికి ఒక ప్రైవేటు కంపెనీలాగా చూస్తాయని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశాన్ని నిర్లక్ష్యం చేయడం లేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ కూడా ఒక రాజకీయ పార్టీ. దక్షిణాదిలో బీజేపీ తన ఉనికిని బలోపేతం చేసుకునే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. మాకు ఇప్పటికే రెండు దక్షిణాది రాష్ట్రాలు పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రధాని మోడీ నాయకత్వంలో దక్షిణాది ప్రజల హృదయాలను గెలుచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో డబ్బులు ఇచ్చే వారికే గనుల కేటాయింపులు జరిగేవి. ఇప్పుడు వేలం ప్రక్రియలో గనుల కేటాయింపు జరుగుతోందన్నారు. బీజేపీ అధికారంలోకి రాకపోతే ఆర్టికల్ 370 ఎప్పటికీ తొలగించబడి ఉండేది కాదన్నారు.



## వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతున్న దండకారణ్యం

మొదటి పేజీ తరువాయి...

కాల్పుల ప్రదేశంలో భారీ సంఖ్యలో ఎ కే – 47, ఎస్ ఎల్ ఆర్ , ఇన్సాస్ రైఫిల్, .303 రైఫిల్, రాకెట్ లాంచర్, బిజీఎల్ లాంచర్ వంటి ఆయుధాలతో పాటు పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. సుక్మా, డి ఆర్ ఎఫ్,సి ఆర్ పి యఫ్ సంయుక్త బలగాలు బీజాపూర్ ఆపరేషన్‌లో భాగంగా పాల్గొన్నాయి.ఎదురు కాల్పుల్లో మృతి చెందిన నక్సలైట్‌లను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది.ఎదురు కాల్పుల్లో డి ఆర్ జి కి చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.గాయపడిన జవాన్ల పరిస్థితి స్థిరంగా ఉందని, ప్రాణహాని లేదని, ఉన్నాతాదికారులు తెలిపారు. సుక్మా జిల్లా కేరలాపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టుల ఉనికి సమాచారం అందడంతో సుక్మా డిఆర్జి, సిఆర్పిఎఫ్ సంయుక్త బలగాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌కు ఉదయం బయలు దేరాయి. ఆపరేషన్ సందర్భంగా భద్రతా బలగాల మధ్య తీవ్ర కాల్పులు కొనసాగాయి. ఎదురు కాల్పుల ప్రదేశంలో భారీగా స్వాధీనం చేసుకున్నారు. మరింత మంది మృతి చెందే అవకాశం ఉ ఒది.లేదా గాయపడే అవకాశం ఉందని, పరిసర ప్రాంతాల్లో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుండి 117 మంది మావోయిస్టులను బలగాలు మట్టు పెట్టి నట్లు డిఐజి సుందర్ రాజ్ పట్వ తెలిపారు. చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి సాయి, హెూం మంత్రి విజయ్ శర్మ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఎన్కౌంటర్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. శాంతి ద్వారానే ఏదైనా సాధ్య మవుతుందని పేర్కొన్నారు.

## ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా రోడ్ల నిర్మాణాలు

మొదటి పేజీ తరువాయి...

క్రమంలో అదనపు భూ సేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌బుక్ పేరు వింటేనే... వైసీపీ నేతలకు గుండె నొప్పి

మొదటి పేజీ తరువాయి...

రాజా, అధికారాన్ని చూసి ఎప్పుడూ గర్వపడొద్దంటూ వైసీపీ నేతలకు హితవు పలికారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలు పాల్పడిన అక్రమాలు, భూకబ్జాలు, అవినీతిపై కూటమి సర్కార్ సమర శంఖం పూరించిందన్నారు. 2019 వరకూ టీడీపీ చూసిన రాజకీయం వేరని.. 2019 నుండి 2024 వరకూ చూసిన రాజకీయం వేరని తెలిపారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేస్తే వెన్ను చూపకుండా ఎదురు నిలబడ్డామన్నారు. అధినేత చంద్రబాబు ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడామన్నారు. క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా అని పేర్కొన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హెూదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హెూదా లేకుండా ఇంటికి పంపామని, ప్యాలెస్‌లు బద్దలు కొట్టామని లోకేశ్ వెల్లడించారు.

## హిమాచల్ నుంచి తెలంగాణకు విద్యుత్

మొదటి పేజీ తరువాయి...

భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదన్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేల్కొనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉ ఒడగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉ త్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

## కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## పదివేలు దాటనున్న భూకంపం మృతులు

మొదటి పేజీ తరువాయి...

భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడిరచారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడిరచారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉ ఒది. ఇదిలా ఉండగా బ్యాంకాక్ లో 10 మంది మరణించగా ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనా వేసింది. భూకంపం కారంణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకు పోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూ విలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉ దయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు– భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడిరచింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే, భూకంపం వల్ల వాటర్ ట్యాంక్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని, అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించి నప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలు చోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్ 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు–అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా

అమరావతి మార్చి 29(నిఘా న్యూస్): ఫ్రీ పథకాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపోవాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వడానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదువు, వైద్యం మాత్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూ పోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచించారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు చేయగలరో అందరూ గమనిస్తున్నారు.. జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రాంతీయ పార్టీలకు ఉపయోగం లేదనే వాదనలో పస లేదని కూడా అన్నారు..

# నేటి నుండి సన్నబియ్యం షురూ

సూర్యాపేట మార్చి29 (నిఘా న్యూస్):: సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్లరో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉ గాది ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30



లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడిరచారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ్కెనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడిరచారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, మార్చి 29 (నిఘా న్యూస్):** రంజాన్ పండుగ సందర్భంగా తన సొంత నిధులతో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల మసీదులకు చెందిన ఇమామ్ మౌజంలకు బట్టలు పంపిణీ చేశారు. చిల్కానగర్ డివిజన్ కు సంబంధించిన మసీదుల మౌజంలకు, ఇమామ్లకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బట్టల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర నాయకులు బదిరుద్దీన్, మాస శేఖర్, పిట్టల నరేష్, చిల్కానగర్ డివిజన్ మస్జిద్‌ల మౌలాలు మౌజంలు ఎండీ.యూసుఫ్, ఎండి.హనీఫ్, ఎండీ. గౌస్, ఎండీ. షఫీ, అసద్,ఎండీ. ఫారూఖ్, ఎండి ఒబేద్, మక్బూల్,ఎండీ. నాసర్, ఎండీ బిలాల్ పాల్గొన్నారు.

# శేషసాయినగర్ లో ఉచిత వైద్య శిబిరం



**ఉప్పల్, మార్చి 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లోని శేషసాయినగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ రజిత రెడ్డి ప్రారంభించారు. శనివారం శేషసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం, ఏ శ్రీనివాస్ రెడ్డి, పవన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులను రజిత రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో ఎం.మోహన్ రెడ్డి నరసయ్య, భీమ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, విప్లవ్ రెడ్డి, ప్రశాంత్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, యాదవ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతరావు, హనుమంత్, రఘురంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు




**కోరుకొండ, మార్చి 29 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజవర్గం బూరు గు పూడి గేటు వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయము లో రుడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరానికి చేరుకున్న ఇండోర్ శాసన సభ్యుల బృందం

### స్వాగతం పలికిన అఖిల భారతీయ కోలి ముదిరాజ్ మహాసభ జాతీయ యువత అధ్యక్షులు



**శంషాబాద్, మార్చి 29 (నిఘా న్యూస్):** మధ్య ప్రదేశ్, ఇండోర్ నగరం శాసన సభ్యులు రమేష్ మెండోలాను హైదరాబాద్ లో రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో అఖిల భారతీయ కోలి ముదిరాజ్ మహాసభ జాతీయ యువత అధ్యక్షులు న్యాయవాది మహేందర్ కేసరి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. రమేష్ మెండోలాతో హైదరాబాద్ నగరానికి వచ్చిన వారిలో మాజీ ఎమ్మెల్యే రాజేంద్ర వర్మ, ఇండోర్ భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షులు సుమిత్ మిశ్రా, ఇండోర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు శ్రవణ్ సింగ్ చావడ, అనిల్ వర్మ, బీజేపీ మాజీ ఎస్ సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ కేసరితో పాటు, సుమన్, పరందాములు, జతిన్ వివేక్ ఉన్నారు.

# శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో అన్నదానం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటల



**ఉప్పల్, మార్చి 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో ఫాల్గుణ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ, పడి, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లలుకోట వెంకటా చారి,మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,ఉప్పొజి రాజు గోపాల్ చారి,శ్రీనివాస్,మధు,పల్లెర్ల గోపి,చిరంజీవి, చోల్లేటి బ్రహ్మ చారి, పురుషోత్తమ చారి, శ్రీనివాస్, శ్రీధర్,రాజ మలేష్ చారి,చంద్రమౌళి,రావిందర్ రెడ్డి, షామీర్పేట ధర్మ రెడ్డి, హనుమంత రెడ్డి,ఫణెందర్,శ్రీనివాస్ గౌడ్,బజారు జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు,బింగి దశరథ్ గౌడ్, ప్రభ దత్,తురాయి దాసు,తీగ విఠల్ రావు,గుముడెల్లి నర్సింగ్ రావు,గౌనె అంజయ్య,శ్రీకాంత్,క్యాదరి ప్రమోద్ కుమార్, సాయిలు, గోపాల్ రెడ్డి,మమిడ్ల బాల్ రాజు, సురేష్,నర్సింహ చారి, మహేష్ చారి,ప్రకాశ్,అనిల్ రెడ్డి,దువ్వల రామేష్,రాం ప్రకాష్, రాజు, రమేష్ చారి,సంతొష్, సాయి,నర్సింగ్,మల్లేశ్,సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్,రావి,తెలంగాణ సంపత్, అంజిరెడ్డి,కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు,ప్రశాంత్ కుమార్,కృష్ణ,మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్, పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్, సాయిరాం,సంతోష్,తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయపోల్ దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

### పోలీస్ కమిషనర్ డా.బి.అనురాధ



**సిద్దిపేట, మార్చి 29 (నిఘా న్యూస్):** పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్, రికార్డ్ రైటర్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని ఎస్ఐ లకు సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ పై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. రాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమ కారుడు నేర్ధం భాస్కర్ గౌడ్ డిమాండ్



**ఉప్పల్, మార్చి 29 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ ని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమకారుడు నేర్థం భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఉప్పల్ నుండి ఉద్యమకారుల బస్సు యాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఉప్పల్ రింగ్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఉద్యమకారునికి అమరులైన కుటుంబాలకు, ఉద్యమకారులకు 250 గజాలు ఇళ్ల స్థలాలు తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డుని తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంవత్సరం గడిచిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమరపరచలేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాటకు ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు అందజేసి తగిన గుర్తింపును ఇవ్వాలని కోరారు. ఆనాడు సంపన్న కులాలు తెలంగాణ రాష్ట్రంపై వారి ప్రాణ త్యాగాలను కూడా లెక్కచేయకుండా రాష్ట్ర సాధించారని, మేధావులు, కవులు, విద్యార్థులు కుల సంఘాలు సకలజనుల త్యాగ ప్రతిరూపమే తెలంగాణ రాష్ట్రం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం నిర్వాహకులు చీమ శ్రీనివాస్, సాయిబాబా రెడ్డి, నారాయణ, జోసఫ్ తెలంగాణ ఉద్యమ మహిళలు, విద్యార్థులు సంఘాలు ఉద్యోగ సంఘాలు మేధావులు పాల్గొన్నారు.

# సూర్యపీఠం ద్వారబంధమునకు విరాళం



**గోకవరం, మార్చి 29 (నిఘా న్యూస్):** సూర్యపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గోకవరంలో నిర్మితమవుతున్న సూర్యపీఠం ద్వారబంధమునకు గోకవరం వాస్తవ్యులు విశ్రాంత అధ్యాపకులు పిల్లంగోరు పాపారావు 54 వేల విరాళమందించారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా సూర్యపీఠం స్థలదాత అక్షింతల రాజా ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ పాపారావు మాస్టారు ముందుగా పీఠం నిర్మాణమునకు 25 వేలు, మొత్తం 79 వేలు విరాళ మిచ్చారన్నారు. హైందవ ధర్మ రక్షణే ప్రధాన ధ్యేయంగా నిర్విరామ కృషితో కొనసాగుతున్న సూర్యపీఠం ట్రస్ట్ సేవలు గుర్తించినటువంటి హిందూ సోదరులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంగినీడి రాంబాబు, గుర్రాల వెంకటేశ్వరరావు,మార్నిడి రంగబాబు,పచ్చిపులుసు సాయి, విప్పర్తి నాగార్జున, కింతాడ సిద్ధు, అమరపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. హిందూ సోదరులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సత్సంకల్పాలు సర్వదా సర్వేశ్వరానుగ్రహంతో సఫలీకృతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగినీడి రాంబాబు,గుర్రాల వెంకటేశ్వరరావు, మార్నిడి రంగబాబు, పచ్చిపులుసు సాయి, విప్పర్తి నాగార్జున, కింతాడ సిద్ధు, అమరపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ లో తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు



- హాజరైన ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ
- తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్



**సీతాఫల్మండి, మార్చి 29 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ్వాన్ని పురస్కరించుకొని సీతాఫల్మండి డివిజన్ తెదేపా నామాల గుండు కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెదేపా వ్యవస్థాపకులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి ఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, పాల్గొన్నారు. నందమూరి రామకృష్ణ పార్టీ పతకావిష్కరణ చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ అన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ప్రాంతాలు వేరైనా తెలుగువారి అంతరంగం ఒక్కటేనని చాటిన వ్యక్తి ఎన్ టి ఆర్ అన్నారు. తెలుగుదేశం గడ్డను అభివృద్ధి వైపు నడిపేందుకు పుట్టిన పార్టీ తెలుగుదేశం అని, కార్యకర్తల పార్టీ అంటేనే తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే పరమావధిగా పనిచేస్తామని అన్నారు. తెదేపా కోసం అంకితభావంతో పనిచేసే నాయకులు కార్యకర్తలు పుష్కళంగా ఉన్నారని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని వల్లారపు శ్రీనివాస్ పేర్కొన్నారు.




నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్ లో పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు దావత్ - ఈ - ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మీడియా (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్) మిత్రులు హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

*-నారాయణపేట, మార్చ్ 29 (నిఘా న్యూస్):*

# గోకవరంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోకవరం, మార్చి 29 (నిఘా న్యూస్):** గోకవరంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల టిడిపి నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు సత్తిబాబు జెండాను ఎగరవేశారు. అలాగే పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జింగం సత్తిబాబు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ బోస్, గునిపె భరత్, రాయవరపు శ్రీనివాసరావు మోట పర్తి ఆనంద్, దుర్గారావు తదితర పార్టీ నాయకులు యువత పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ స్వామికి ఎంపీ ఈటల పూజలు



**ఉప్పల్, మార్చి 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



**సిద్దిపేట, మార్చి 29 (నిఘా న్యూస్):** సిద్దిపేట పట్టణం ఓల్డ్ బస్టాండ్ ముస్తాబాద్ చౌరస్తా ఆటోల పైన ఇష్టం ఉన్నట్లు పేర్లు రాసుకుని డీజే బాక్సులు, సౌండ్ బాక్స్ లు పెద్దగా పెట్టుచు ఆటోలో కూర్చున్న వారికి మరియు రోడ్డుపై వెళ్లే వారికి ఇబ్బంది కలిగిస్తున్నారని సమాచారం పైన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఇబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆటోల పైన వెనుక భాగంలో ముందు భాగమున రాసిన పిచ్చిపిచ్చి రాతలను తీసివేయాలని అలా రాసిన ఆటోల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. డీజే బాక్సులు పెట్టి ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా లేకుండా ఆటోలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు.

## చైతన్య భారతిలో ఘనంగా ఉగాది వేడుకలు



**ఉప్పల్, మార్చి 29 (నిఘా న్యూస్):** విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఉప్పల్ డివిజన్ లో ని గణేష్ నగర్ కాలనీలో గల చైతన్య భారతి హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి ఆరు రుచులు కలిగిన ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులందరికీ సేవించడం జరిగినది. ఈ ఉగాదిని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వేములకొండ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ ఉగాది విశిష్టతని విద్యార్థులందరికీ తెలియజేయడం జరిగిందని తెలిపారు. మన నిత్యజీవితంలో మనకు తీపి జ్ఞాపకాలు, మమకారం అవన్నీ విషయంలో ఉగాది విశిష్టత తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా ఉగాది వేడుకలు

### ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, మార్చి 29 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఉగాది పర్వదినం న ప్రజలు అందరూ సుఖ శాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం భవితల పంచాంగ శ్రవణం వసంత కోయిల గానంతో పాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది. ఈ నూతన తెలుగు సంవత్సరంలో మీ జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ విశ్వావసు సంవత్సర 2025-26 తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కుల దురహంకార హత్యలను ఖండించిన కెవిపిఎస్



**వలిగొండ, మార్చి 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కుల దురాహంకారంతో గొడ్డలి తో నరికి అతి కిరతకంగా చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన కూరెళ్ల సాయికుమార్ అదే గ్రామానికి చెందిన యువతితో రెండు సంవత్సరాలుగా వీళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు. వీరిద్దరి కులాలు వేరు కావడంతో వారి ప్రేమకు యువతి తండ్రి ముత్యం సాధయ్య తన కూతురుతో మాట్లాడు తున్నాడని సాయికుమార్ పుట్టిన రోజు చేసుకుంటున్న సందర్భంలో గురువారం రాత్రి 10 గంటల సమయంలో గొడ్డలితో వేటాడి నరికి చంపాడు. సాయికుమార్ స్నేహితుడు అఖిల్, సాధయ్యను అడ్డుకున్న వినిపించుకోకుండా 200 మీటర్ల దూరం వెంబడించి నరికి చంపాడు. ముత్యం సాధయ్య ను అతనికి సహకరించిన వాడిని కఠినంగా శిక్షించాలని అని జిల్లా కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం పక్షాన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని యాదాద్రిభువనగిరి జిల్లా కెవిపిఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## కుల దురహంకార హత్యలను ఖండించిన కెవిపిఎస్



**వలిగొండ, మార్చి 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కుల దురాహంకారంతో గొడ్డలి తో నరికి అతి కిరతకంగా చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన కూరెళ్ల సాయికుమార్ అదే గ్రామానికి చెందిన యువతితో రెండు సంవత్సరాలుగా వీళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు. వీరిద్దరి కులాలు వేరు కావడంతో వారి ప్రేమకు యువతి తండ్రి ముత్యం సాధయ్య తన కూతురుతో మాట్లాడు తున్నాడని సాయికుమార్ పుట్టిన రోజు చేసుకుంటున్న సందర్భంలో గురువారం రాత్రి 10 గంటల సమయంలో గొడ్డలితో వేటాడి నరికి చంపాడు. సాయికుమార్ స్నేహితుడు అఖిల్, సాధయ్యను అడ్డుకున్న వినిపించుకోకుండా 200 మీటర్ల దూరం వెంబడించి నరికి చంపాడు. ముత్యం సాధయ్య ను అతనికి సహకరించిన వాడిని కఠినంగా శిక్షించాలని అని జిల్లా కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం పక్షాన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని యాదాద్రిభువనగిరి జిల్లా కెవిపిఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## సరోజినీ దేవి ఇన్చార్జ్ ఆర్ఎంఓగా డాక్టర్.ఎండి.ఇబ్రహీం



**మెహిదీపట్నం, మార్చి 29 (నిఘా న్యూస్):** నగరంలోని సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని చేతుల మీదుగా ఇన్చార్జ్ ఆర్ ఎం ఓ గా డాక్టర్ ఎండి ఇబ్రహీం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఆర్ ఎం ఓ డాక్టర్ నాజాఫి బేగం, ఆర్ ఎం ఓ డాక్టర్ ఎం.నీరజ ఉన్నారు.

## కురుమ విద్యా కమిటి క్యాలెండర్ ఆవిష్కరణ

### జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ




**కరీంనగర్, మార్చ్ 29 (నిఘా న్యూస్):** విద్యానగర్ లోని విజ్ఞాన్ హై స్కూల్ లో కురుమ విద్యా కమిటీ జిల్లా అధ్యక్షులు పోలె శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల వీరయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడాయిలన్న కురుమ మాట్లాడుతూ గతంలో కురుమ విద్యా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలోని కురుమ మెరిట్ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రజ్ఞా పురస్కార్ అవార్డ్స్ పంద్రాగస్టు రోజున ఇవ్వడం జరుగేదన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరం కరీంనగర్ జిల్లా కురుమ విద్యా కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవల్సిన అవసరమున్నాదన్నారు. కురుమ విద్యా కమిటీలో ఉన్న కురుమ మేధావి వర్గం కురుమ కులానికి ఆదర్శంగా ఉండాలన్నారు. విద్యా, ఉద్యోగ రంగాలలో కురుమలు ముందుండడానికి కురుమ విద్యా కమిటీ కృషి చేయాల్సిన అవసరమున్నదన్నారు, మన కురుమ కులంలో అక్షరాస్యత తక్కువ ఉన్నందున కురుమ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించుచూ కురుమల అభివృద్ధికి అన్ని రంగాలలో అన్ని కులాలవారితో సమాన స్థాయిలో ఉండడానికి కృషి చేయాల్సిన అవసరమున్నాదన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె రాజు, విద్యా కమిటీ జిల్లా అధ్యక్షులు పోలె శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల వీరయ్య, ట్రస్ట్ అధ్యక్షులు చిగుళ్ల శ్రీనివాస్, కురుమ యూత్ అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్, నగర అధ్యక్షులు కర్రె శ్రీనివాస్, విద్యా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీరల్ల కుమారస్వామి, జిల్లా సలహాదారులు పెద్ది రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి పెద్ది రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సురేష్ బాబు, సీతల వెంకటరమణ, గుంటి కుమార్, సెవ్వాల గంగయ్య, సీతల పద్మ, యెముండ్ల సరిత తదితర నాయకులు హాజరైనారు.

## నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

### కాయకల్ప బృందం సభ్యులు



**హైదరాబాద్, మార్చి 29 (నిఘా న్యూస్):** కాయకల్ప బృందం సభ్యులు నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా తో కలియ తిరుగుతూ ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాలలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు రోగులకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని క్షుణంగా పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత సంతృప్తిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. దీంతోపాటు పలు రిజిస్టర్లను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. పరిపాలన విభాగం సైతం మంచిగుందని కితాబిచ్చారు. ఆరోగ్య కేంద్రంలో పరిశీలించిన ఆరోగ్య అంశాలను క్రోడీకరించి నివేదిక సిద్ధం చేసి, సిద్ధం చేసిన నివేదికను వైద్యశాఖ ఉన్నత అధికారులకు సమర్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాయకల్ప జహీరాబాద్ డాక్టర్ల బృందం, ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

### టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్



**అంబర్ పేట, మార్చ్ 29 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శనివారం బాగ్ అంబర్ పేట్ లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పథకానికి అర్హులైన వారు ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారుల అర్హతలు, వయోపరిమితి, వార్షిక ఆదాయ పరిమితి యూనిట్లకు ఇచ్చే రాయితీలు, దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం, వంటి అంశాలపై విధి విధానాలు విడుదలైనందున అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 6నుంచి మే 20 వరకు 45 రోజుల పాటు మండల స్థాయిలో దరఖాస్తులను పరి శీలిస్తారని, ఒకే గ్రామంలో బహుళ స్వయం ఉపాధి పథకాలకు అవకాశం ఉందదని తెలిపారు. అర్హతకు సంబంధించిన పరిశీలన పూర్తి అయ్యాక ఎంపిక చేసిన దరఖాస్తులను జిల్లా స్థాయి పరిశీలనకు పంపుతారన్నారు. మే 21 నుండి 31 వరకు జిల్లా స్థాయిలో పరిశీలన ఉంటుందని, ఆ తర్వాత ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను జిల్లా ఇన్ చార్జి మంత్రికి పంపుతారని తెలిపారు. మంత్రి ఆమోదం పొందిన దరఖాస్తులను ఈ పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా జూన్ 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తారని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. స్వయం ఉపాధిలో వారం నుంచి పక్షం రోజులపాటు శిక్షణ ఇస్తారని, రాయితీ విడుదలైన16 రోజుల్లో లబ్ధిదారులు బ్యాంకు ఖాతా తెరవాల్సి ఉంటుందని ఆయన సూచించారు.

## దేశాభివృద్ధికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవసరం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి, మార్చి 29 (నిఘా న్యూస్):** వన్ నేషన్ – వన్ ఎలక్షన్ పై శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, వీడియో కాలనీ, జె.పి.నగర్, దోవా కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షులు, సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, 1984 లోనే కోరిందని మెజారిటీ లేకపోవడం వలన కాలేదని, జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఎన్నికల ఖర్చు తగ్గింపు,ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు. స్వీడన్, దక్షిణాఫ్రికా తదితర మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్థారని గుర్తు చేసారు. 2024 లోక్ సభ ఎన్నికల అంచనా వ్యయం 1.35 లక్ష కోట్లని, జమిలి ఎన్నికల వల్ల 4.5 లక్ష కోట్లు మిగులుతాయని గుర్తుచేశారు. జీడీపీలో 1.5 శాతం అని పేర్కొన్నారు, మొదటి దశలో లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించి తర్వాత 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. దీని కోసం ఆర్టికల్ 82ఎ, 83, 172, 327 రాజ్యాంగ సవరణలు అవసరమన్నారు. దీని వలన విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందనే విమర్శలు ఉన్నాయని, స్థానిక పార్టీల ప్రాముఖ్యత ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్ రావు, వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్, వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్,అంకమ్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కుల, ఆదాయ.. ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయండి




### తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నేతలు

**అంబర్ పేట, మార్చ్ 29 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకుంటున్న యువతి యువకులకు సకాలంలో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలని అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అంబర్ పేట తహసిల్దార్ వీరాభాయ్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ పథకానికి పెద్ద సంఖ్యలో యువతి యువకులు దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు వారు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జత చేయవలసి వస్తుందని ఆయన తెలిపారు. ధ్రువీకరణ పత్రాల కోసం చాలామంది మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటున్నారని, వీరికి వెంటనే పత్రాలను జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే యువత పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు నజయ్ ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్, బొట్టు మహేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, దశరథ్, సాయి, రాజేష్, ఫెరోజ్, కాశి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో ఇఫ్తార్ విందు



**రామంతపూర్, మార్చి 29 (నిఘా న్యూస్):** రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం శాంతి సామరస్యాల మధ్య ఉపవాస దీక్షలు కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. మతాల కతీతంగా జరుపుకునే ఇఫ్తార్ విందుకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకా నగర్ డివిజన్ కు చెందిన మము కిరణ్, పర్వీన్ అల్తాఫ్ మనం, మైమూద్ అఫ్రోజ్, షరీఫ్, షబ్బీర్ జావీద్, ఇర్ఫాన్, సుదర్శన్, సలీం, ఉప్పల్ డివిజన్ మెంబెర్స్ ఆఫ్సర్, మౌలానా, వహీద్, మహమ్మద్,శ్రీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరెడ్డి, జంగా రెడ్డి, అంజహా, చెంచుల్, శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్, అజ్మత్, ప్రవీణ్, రబ్బానీ, రఫీక్, వాసీద్ ఇస్మాయిల్, వాశీమ్, లతీఫ్, ముజుఫర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణములు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, మార్చి 29 (నిఘా న్యూస్):** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు సంబంధించిన 31 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో సంస్థ వారి వీల్ చైర్లు, సిపి చైర్లు, రో లెటర్లు, బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిల్లు, చెవి మిషన్లు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఎంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మారిశెట్టి భద్రం ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా విభిన్న ప్రతిభావం అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, మూడు మండలాల ఎంఈఓ లు, యుటిఎఫ్ నాయకులు, మూడు మండలాల ఐఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**శ్రీకాళహస్తి, మార్చ్ 29 (నిఘా న్యూస్):** వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్న దృష్ట్యా, శ్రీకాళహస్తిలో పాతబస్టాండ్ దగ్గర కొట్టే సాయి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు కుమార్, మాధవ మహేష్, గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, అరిగిల వేణుగోపాల్, పగడాల సుధాకర్, వేపూరి భాస్కర్, టి ఆర్ బాలాజీ, ఈర్ల చిరంజీవి, ఢిల్లీ బాబు, లీలాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6న శ్రీ సీతారాముల శోభాయాత్ర

### నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత



**నల్లకుంట, మార్చ్ 29 (నిఘా న్యూస్):** శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీన నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల శోభాయాత్ర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం గోల్నాక వెజిటేబుల్ మార్కెట్, వీరాంజనేయ స్వామి దేవాలయం తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటించి ప్రజలను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో శోభాయాత్ర ప్రారంభమై చే నంబర్, ఫీవర్ హాస్పిటల్, కాచిగూడ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాలకు చేరుకుంటుందన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు శోభాయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి,బిజెపి సీనియర్ నాయకులు కే జె బాబు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



దోమల నివారణకు జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు శనివారం నల్లకుంట డివిజన్ గోల్నాక మార్కెట్ హనుమాన్ నగర్ లో ఎంటమాలోజీ సిబ్బంది ఏసిఎం లిక్విడ్ ను పిచికారి చేశారు. సీనియర్ ఎంటమాలోజీ అధికారి దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు సూపర్వైజర్ కిషన్ నాయక్ బృందం హనుమాన్ నగర్ లోని ఇంటింటికి తిరిగి ఏసిఎం లిక్విడ్ ను పిచికారి చేశారు.

*–అంబర్ పేట, మార్చ్ 29 (నిఘా న్యూస్):*

## తెలుగువారి దిక్సూచి ఎన్టీఆర్

### శ్రీకాళహస్తిలో తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు




**శ్రీకాళహస్తి, మార్చ్ 29 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు స్వర్గీయ నందమూరి రామారావుకు తెలుగుదేశం ఆవిర్భావం సందర్భంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నందు జండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బొజ్జల. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన వివిధ గ్రామాలు పట్టణాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా పలు ప్రాంతాలలో జెండాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు చేయూతని ఇచ్చే దిశగా ఏర్పాటు చేసిన ఈ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయబాబు కంట రమేష్ చెంచయ్య నాయుడు రవి ఢిల్లీ బాబు దుర్గాప్రసాద్ వినయ్ ఖాదర్ ప్రవీణ్ బాలాజీ జయప్రకాష్ తెలుగుదేశం మహిళలు పాల్గొన్నారు.

## ఫోటోలు తీసి వాహనదారులను వేధించకండి

### ట్రాఫిక్ పోలీసులను కోరిన కార్పొరేటర్




**అంబర్ పేట, మార్చ్ 29 (నిఘా న్యూస్):** ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే గోల్నాక చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల ఫోటోలు తీసి జరిమానాలు విధించడం పట్ల నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ రద్దీ చౌరస్తాలో వాహనాల రాకపోకలను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు చాటుగా నిలబడి తమ వాహనాల ఫోటోలు తీస్తున్నారని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ శనివారం గోల్నాక చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు కలిసి మాట్లాడారు. వాహనాల ఫోటోలను తీసి జరిమానాలు విధించడం ద్వారా జరిమానాలు కట్టలేక పేదలు ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ తెలిపారు. వాహనాల ఫోటోలు తీసి వేధించవద్దని ఆమె ట్రాఫిక్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## ఎంఇఎస్ కాలనీలో కార్పొరేటర్ శాంతి రెడ్డి పర్యటన



**అల్వాల్, మార్చ్ 29 (నిఘా న్యూస్):** అల్వాల్ డివిజన్ పరిధిలోని ఎంఇఎస్ కాలనీలో శనివారం కార్పొరేటర్ శాంతి రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు సీసీ రోడ్లు, సివరేజ్ లైన్ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ ను కోరారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించి, ఆయా పనులు ప్రారంభానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వరుణ్, రామారావు, చందూ, జలమండలి మేనేజర్ చారి, శేఖర్, ఇమ్రాన్, సజ్జాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**తాండూరు, మార్చి 29 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ను కలవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి చట్టబద్ధంగా బీసీ బిల్లును ఆమోదింపజేసి నివేదికను కేంద్రానికి పంపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ కలను నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# టిడిపి జెండాను ఆవిష్కరించిన తిక్కారెడ్డి వర్గీయులు

- మంత్రాలయం టీడీపీలో కుమ్ములాటలు
- ఏ వర్గం వెంబడి వెళ్తే పథకాలు అందుతాయో తెలియక ప్రజల ఆందోళన
- టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో ఎవరికి వారే తుంగభద్ర నది తీరే
- నాటి ఎన్నికల నుండి నేటి వరకు తీరు మారని వైనం
- చోద్యం చూస్తున్న అధిష్టానం

**కర్నూలు, మార్చి 29 (నిఘా న్యూస్):** నియోజకవర్గమైన మంత్రాలయంలో ఆరని తెలుగుదేశం పార్టీ లోవర్గ విభేదాలు మరోసారి బయటపడ్డాయి. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి వర్గాలు వారు,వేరువేరుగా మంత్రాలయం నియోజకవర్గంలో నిర్వహించారు. అలాగే, శ్రీ రాఘవేంద్ర స్వామి కూడలి నాగలదిన్నె రోడ్డులో రాఘవేంద్రారెడ్డి జెండా ఆవిష్కరించగా, అదే కూడలిలోని మాధవరం రోడ్డులో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జెండాను మండల కన్వీనర్ పన్నగ వెంకటేశప్ప స్వామి ఆవిష్కరించారు. అంతేకాకుండా ఎన్నికల నాటు నుండి నేటి వరకు టిడిపి వర్గం రెండు వర్గాలుగా విడిపోయి, ఎవరికి వారే తుంగభద్ర నది తీరి అన్న చందాగా మారిందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. టిడిపిలో ఇంత వర్గ పోరు నడుస్తున్న అధిష్టానం చూస్తూ ఉండడం ఏమిటని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. కేవలం కూటమి నాయకులు ముగ్గురు మూడు దిక్కులుగా విడిపోయి ఆధిపత్య పోరు కోసం టిడిపి రెండు వర్గాలుగా విడిపోయి ఎవరి ప్రజలు నమ్మాలో ఎవరు నమ్మకూడదు నియోజకవర్గ ప్రజలు అర్థం కాక ఎవరి వెనకాల వెళితే ప్రజా సంక్షేమ పథకాలు అందుతాయో తెలియక, తికమఖకు గురి చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. కర్నూలు జిల్లా అధ్యక్షత వహించిన తిక్కారెడ్డి వర్గం ఒకవైపు, టిడిపి అధిష్టానం మెరుపు ఎమ్మెల్యేగా పోటీ చేసిన రాఘవేంద్ర రెడ్డి వర్గం ఒకవైపు, వర్గాలుగా విడిపోయి, వారి ఆధిపత్య పోరుకోసమే పోరాడుతున్నారు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోవడంలో విఫలమయ్యారని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. కనీసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కూడా కలిసి నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని మంత్రాలయం మండల ప్రజలు అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోవు కాలంలో టిడిపి పార్టీకి మరో ఎదురు దెబ్బగా మారి, వైఎస్ఆర్సిపి బాలనాగరెడ్డి విజయం తథ్యమని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా కూటమిలో కుమ్మలాటలు మాని, ఎవరికి వారే తుంగభద్ర నది తీరే అన్న మాటలను విడిచి, ఆధిపత్య పోరు కోసం కాకుండా, ప్రజల శ్రేయస్సు కోసం పోరాడాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. అలాగే ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఈ కూటమి కుమ్మలాటకు తెరదించేసి అందరినీ ఒకటి చేసి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా ఈ కూటమి నాయకుల తీరు చూసి, నియోజకవర్గ ప్రభుత్వ అధికారులకు కూడా తలనొప్పిగా మారిందని, వారు అంటున్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు ప్రెస్ క్లబ్ పురస్కారాలు




- హాజరైన తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

**తూప్రాన్, మార్చి 29 (నిఘా న్యూస్):** దేశం కోసం బార్డర్ లో సైనికులు సేవ చేస్తే, పట్టణాలలో గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ లు తన చేతుల మీదుగా ఇవ్వడం గర్వించదగినదన్నారు, వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేయడం తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం అని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి కితాభిచ్చారు. ముఖ్యంగా గ్రామం, పట్టణం, రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా సుభిక్షంగా ఉండాలంటే కార్మికుల చొరవ మాత్రమేనని అలాంటి వారికి ఎంత చేసినా తక్కువేనన్నారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి స్టీల్ వాటర్ బాటిల్ ను తన వంతుగా ఉచితంగా అందిస్తానని పేర్కొంటూ అప్పటికప్పుడే ఒక మూడు నాణ్యమైన మిల్టన్ కంపెనీకి చెందిన స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. మిగతా సిబ్బందికి అందిస్తానని హామీ ఇచ్చారు, మంచినీళ్లు తాగడం వలన మనిషికి కలిగే ప్రయోజనాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో పారిశుధ్య కార్మికులు పడుతున్న పాట్లు కృషి అభినందనీయమని ప్రతి పనికి ముందుండి సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అమోఘమని పేర్కొంటూ సూచి శుభ్రత పై సేవలు అందిస్తున్న వారికి తూప్రాన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా సన్మాన పత్రం అందజేయడం పట్ల ఆయన సంతోషం వ్యర్థపరిచారు. ఈ కార్యక్రమాన్ని చేయాలని తలిచి దిగ్విజయం చేసిన ప్రెస్ క్లబ్ కమిటీ ఆఫీసర్స్, జయచంద్ర రెడ్డితో పాటు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిలు ప్రశంసించారు. ఇందులో మున్సిపల్ మేనేజర్ ఏ.రఘువరన్, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో టిడిపి జెండాను ఆవిష్కరించిన మంత్రి




**కొలిమిగుండ్ల, మార్చి 29 (నిఘా న్యూస్):** బనగానపల్లె పట్టణంలోని స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హాయంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని గ్రామాల అభివృద్ధి తమ లక్ష్యమని ఆనాడు నందమూరి తారక రామారావు 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఒక్క నందమూరి తారక రామారావు కే దక్కిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, రాయలసీమ సలాం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సీనయ్య,ఇంకా మండలంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్. నాజాఫి బేగం సేవలు అభినందనీయం



- సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.మోదిని

**మెహిదీపట్నం, మార్చి 29 (నిఘా న్యూస్):** నగర పరిధిలోని మెహందీ పట్నం సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో గత ఎనిమిది సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఆర్.ఎం.ఓ.డాక్టర్ నాజాఫి బేగం పదవి విరమణ పొందారు. పదవి విరమణను పురస్కరించుకుని సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని అధ్యక్షతన పదవి విరమణ సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పదవి విరమణ పొందిన ఆర్.ఎం.ఓ.డాక్టర్ నాజాఫి బేగం కు దంపతులైన డాక్టర్ సయ్యద్ ముర్తుజా హైదర్ జై దిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞాపికను అందజేశారు. డాక్టర్ నాజాఫి బేగం అంకితభావంతో విధులు నిర్వహించే వారని వారి సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంతో వారి జీవనం గడపాలని ఆకాంక్షించారు. పదవి విరమణ పొందిన ఆర్ ఎం ఓ డాక్టర్ నాజాఫి బేగం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అయిన తర్వాత పదవి విరమణ తప్పదని సూచించారు. 33 సంవత్సరాల కాలం పాటు సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పోచంపాడు డ్యామ్ సైట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో పదవి విరమణ పొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్.ఎం.డి.ఇబ్రహీం, ఆర్.ఎం.ఓ.డాక్టర్.ఎం.నీరజ, డాక్టర్ గీతాంజలి, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సింగ్ సిబ్బంది, పీజీ విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది, ఫార్మసిస్టులు, ఎం.ఎన్.ఓ.లు, ఎఫ్ ఎన్ ఓ లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.




రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని గోల్నాక డిఎన్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జె. నరసయ్య, నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎన్ సేవా సమితి అధ్యక్షుడు డిఎన్ నర్సింగ్ రావు, కేజీ బాబు, లక్ష్మణ్, రవుఫ్ సార్, నర్సింగ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట, మార్చ్ 29 (నిఘా న్యూస్):*

## బస్తీ దవాఖానను వెంటనే ప్రారంభించండి

### హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషన్ ను కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతాపూర్, మార్చి 29 (నిఘా న్యూస్):** హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కన్నన్ ను రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి శనివారం కలిసి రామంతాపూర్ లో బస్తీ దావఖానా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రామంతాపూర్ రాజేంద్ర నగర్ లో కమిటీ హాల్ బస్తీ దావఖానా పనులు దాదాపు పూర్తి అయ్యాయని, వెంటనే బస్తీ దావఖానా ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. డివిజన్ లో బస్తీ దావఖానా లలో డాక్టర్లు, మందులు అందుబాటులో ఉండట్లేదని ఉండేలా చూడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ వెంటనే మేము ఇచ్చిన బస్తీ దావఖానాలను మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది.డాక్టర్లు, వైద్య సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు తగ్గించాలని సీడీఎంఏకు వినతి పత్రం



**బాలాపూర్, మార్చ్ 29 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెరిగిన ఆస్తి పన్నులు తగ్గించాలని మీర్పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో సిడిఎంఏ కార్యాలయంలో డైరెక్టర్ టీకే శ్రీదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి గతంలో ఇచ్చిన లేఖ మేరకు సీడీఎంఏ నుండి వివరాల కోసం కమిషనర్ కు లెటర్ వచ్చిందని, త్వరలో కార్పొరేషన్ లోని ఈ ఆస్తి పన్నుల సమస్య తీరనుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బొక్క రాజేందర్రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, కోఆప్షన్ సభ్యులు రజాక్, బీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్, కార్పొరేషన్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలుజమాల్పూర్సునీత, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, నాయకులు శశి పాల్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, జగాల్ రెడ్డి, హేము నాయక్, పంతంగి మాధవి, లలితా జగన్, అవినాష్, దయానంద్ ముదిరాజ్, బలరాం, వెంకటరెడ్డి రవీందర్ రెడ్డి, సింగం రాజు బిందు తదితరులు పాల్గొన్నారు.

# అవుకు పట్టణంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొలిమిగుండ్ల, మార్చి 29 (నిఘా న్యూస్):** అవుకు మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు అవుకు టిడిపి మండల కన్వీనర్ ఐ వి.ఉగ్రసేనారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఐ.వి.ఉగ్రసేనారెడ్డి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే ఒక బ్రాండ్ అని టిడిపికి ఏ గ్రామంలో చూసుకున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ కోసం పని చేయడానికి ఎప్పటికీ సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ అని ఈ పార్టీ ఎల్లప్పటికీ ఉంటుందని ఐ వి ఉగ్రసేనారెడ్డి అన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచాయని గ్రామాల అభివృద్ధి తమ లక్ష్యమని ఐ వి. ఉగ్రసేనారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దంతెల రమణ, వెంకటరమణ నాయక్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంకొండలో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



**బెల్లంకొండ, మార్చి 29 (నిఘా న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు బి ఎస్ కే మస్తాన్ షరీఫ్, సర్పంచ్ జ్యోతి సముద్రం, నాగిరెడ్డి పాలెం లో కోరు కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, చంద్రాజుపాలెంలో బిసి అధ్యక్షులు గుంజ గంగారావు కందిపాడు గ్రామంలో మండల అధ్యక్షులు నల్ల మేకల లక్ష్మీనారాయణ, మాచయపాలెంలో గుడిసె కొండయ్య వివిధ గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ జెండాను ఎగురవేసి జై తెలుగుదేశం, జై ఎన్టీఆర్, జై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# తిరుపతిలో పాస్టర్ మృతికి నిరసనగా కొవ్వొత్తుల నివాళి



**తిరుపతి, మార్చి 29 (నిఘా న్యూస్):** పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి తిరుపతి పాస్టర్లు ఆంధ్రప్రదేశ్ డిసబ్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వై ప్రవీణ్, పాస్టర్ అరుల్ అరుసు ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు, తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చస్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతి వెస్ట్ చర్చి వెలుపల మార్చి 25న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి తిరుపతిలోని అన్ని క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు, నాయకులు, విశ్వాసులు పాల్గొని ఆయన కుటుంబ సభ్యుల కోసం,ఆయన పరిచర్య కోసం ప్రార్థన చేస్తు, కొవ్వొత్తులు వెలిగించి నివాళాలు అర్పించి సంతాపం తెలిపారు.పాస్టర్ అరుల్ అరసు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, ఆయన స్థానాన్ని ఎవరు పూర్తిచేయలేరని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో ఈస్ట్ పారిష్ పాస్టర్. బెంజిమెన్, వెస్ట్ చర్చి పాస్టర్.జాన్సన్, రిటైర్డ్ ఎఎస్ పి దేవదానం, పాస్టర్. లాజర్, ఉప సర్పంచి ఉమాపతి, దిలీప్ కుమార్, రాజేష్ అమర్ దేవ్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల పంపిణీ



**ధర్మపురి, మార్చి 29 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల విద్యావనరుల కేంద్రంలో ఏఎల్ఐఎం అండ్ సమగ్ర శిక్షా వారి సహకారంతో మండలంలోని వివిధ రకాల అంగ వైకల్యం కలిగిన దివ్యాంగ పిల్లలకు మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ శనివారం ఉపకరణాలు పంపిణీ చేశారు. ఎర్ర కృష్ణజ్ఞ (నాయకంపల్లి), పిట్టల కీర్తన (పెర్కపల్లి), మైనేని స్వాతి (నాయకంపల్లి) మార్క రక్షిత (రామయ్యపల్లి) ఉపకరణాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విలీన విద్యా ఉపాధ్యాయులు బి.దుర్గ ప్రసాద్, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వల్లివేడులో తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు



**చంద్రగిరి, మార్చి 29 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు పంచాయతీలో కని విని ఎరగని రీతిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కె.శివప్రసాద్ రెడ్డి,టిడిపి నాయకులు వి.సతీష్ రెడ్డి,సి.అమర్నాథ్ రెడ్డి,యూనిట్ ఇన్చార్జ్ జయ ప్రకాష్,మోహన్ గాంధీ,స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.టిడిపి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి,ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకత్వం వర్ధిల్లాలి, జై నాని అంటూ నినాదాలు చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పులివర్తి నాని నాయకత్వంలో ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలని ఉద్దేశంతో పనిచేస్తున్నాం అని టిడిపి నాయకుడు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ, ఎంపీటీసీ, 2029 ఎన్నికల్లో ఓటు శాతం పెరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. అలాగే పాకాల మండలంలోని పెద్దరామాపురం, మొగరాల, దామలచెరువు, పాకాల, గాదంకి, చెన్నుగారి పల్లి, కావలివారిపల్లి, బందార్లపల్లి, చిన్న గొర్పాడు, పెద్ద గోర్పాడు, ఇరంగారిపల్లి, ప్రతి పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వాడ వాడలా రెప రేపలాడిన తెలుగుదేశం పార్టీ జెండాలు. ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో విజయ్ శేఖర్ రెడ్డి,దయాకర్,శ్రీధర్ రెడ్డి,మహేష్ రెడ్డి,పురుషోత్తమ రెడ్డి,అయ్యప్ప రెడ్డి, రాంబాబు రెడ్డి,సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,రుషేంద్ర రెడ్డి, బూత్ ఇంచార్జ్ జి.రెడ్డి ప్రసాద్,కిరణ్ కుమార్ రెడ్డి,టి.హరి, ఎ.విక్రమ్, ఆర్.చందు కుమార్, ఏ.జ్యోతిష్, టి.వినోద్, టీ.జిత్తు, దిలీప్ ప్రసాద్, సురేష్, రఘునాదయ్య, టి.వెంకటస్వామి, వై.హరి, మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొని దిగ్విజయం చేశారు.

# సకాలంలో సర్టిఫికేట్లను జారీ చేస్తున్నాం

## అంబర్ పేట తహసిల్దార్ వీరాభాయి



**అంబర్ పేట, మార్చ్ 29 (నిఘా న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి కులం, ఆదాయం సర్టిఫికేట్లను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో జారీ చేస్తున్నామని అంబర్ పేట తహసిల్దార్ ఎం.వీరాభాయి తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి కులం, ఆదాయం సర్టిఫికేట్ల కోసం రద్దీ పెరిగిందన్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే సర్టిఫికేట్లను జారీ చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ అయితే మాత్రం ఇంటికి వెళ్లి విచారణ చేసిన తర్వాత జారీ చేస్తున్నామని చెప్పారు. ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, తమ సిబ్బంది ఎక్కువ సమయం కేటాయించి సర్టిఫికేట్లు పెండింగ్ లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే పగటిపూట సర్వర్ డౌన్ ఉండడంతో కొద్దిగా ఆలస్యం అవుతుందని, అయినా తమ సిబ్బంది సమయం తీసుకొని అన్ని సర్టిఫికేట్లను అప్లోడ్ చేస్తున్నారని తెలిపారు. సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకునే వారు బ్రోకర్లను ఆశ్రయించవద్దని తాసిల్దార్ సూచించారు. అలాగే మీసేవా నిర్వాహకులు కూడా దరఖాస్తుదారుల నుంచి సిటిజన్ చార్టర్ లో సూచించిన ప్రకారమే డబ్బులు తీసుకోవాలని, ఎక్కువ డబ్బులు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి దానికి అఫిడవిట్ అవసరం లేదని చెప్పారు. తాము అడిడితే తప్పా అఫిడవిట్ పెట్టాల్సిన అవసరం లేదని ప్రజలకు సూచించారు. సర్టిఫికేట్ల జారీలో ఏ ఇబ్బంది ఉన్నా లేదా సిబ్బంది ఎవరైనా సతాయిస్తే నేరుగా తనను కలువొచ్చని వివరించారు. ఏప్రిల్ ఐదో తేదీ వరకు సమయం ఉన్నందున దరఖాస్తుదారులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అందరికి కూడా సమయం లోపలే సర్టిఫికేట్లు జారీ చేస్తామన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

## తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మార్చి 29 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శనివారం తిరుపతిలో స్థానిక ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే ఆరణి తెలిపారు. అధికారులతో కలిసి ప్రజల నుంచి ఎమ్మెల్యే పెద్ద ఎత్తున వినతులను స్వీకరించారు. ప్రజాదర్బార్ లో మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి, రెవెన్యూ శాఖకు సంబంధించి, అందాయాని, టిటిడి, దేవాదాయశాఖకు సంబంధించి పోలీసు శాఖకు సంబంధించి, నీటిపారుదల శాఖకు సంబంధించి, వందకు పైగా వినతులు రావడం జరిగిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించామాన్నారు. ప్రజల సమస్యల పరిస్కారించడానికి ప్రజాదర్బార్ తోపాటు జనవాణి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ క్రమంలో కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహశిల్దార్ రామచంద్రయ్య, ఎస్పీడిఎల్ ఏడి రామాంజనేయులు కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, కార్పోరేటర్లు, స్థానిక సమస్యలుతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అనుమతులు ఒక విధంగా నిర్మాణాలు మరొక విధంగా..!

- అడిగితే తనకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు



**మేడిపల్లి, మార్చి 29 (నిఘా న్యూస్):** పిఎంసి పరిధిలోని ధరణీ కాలనీలో అక్రమ నిర్మాణాలు అనేకముగా జరుగుతున్నాయి. అనుమతికి మించి కడుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు అనేకమార్లు ఫిర్యాదులు చేసిన తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటి నిర్మాణం చేపట్టడానికి ప్లానింగ్ లో ఒకవిధంగా అనుమతులు పొంది,నిర్మాణ సమయంలో అందుకు విరుద్ధంగా అదనపు అంతస్థులు, సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై అనేకమార్లు ఫిర్యాదులు చేస్తే తప్ప అధికారులు చర్యలు చేపట్టడం లేదని, అదికూడా కంటితుడుపు చర్యగా అక్రమ నిర్మాణంలో కొంత భాగాన్ని విరగ్గొట్టి టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతుల దులిపేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ తర్వాత మళ్లీ యథాస్థానంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండడం గమనార్హం. దీని వెనుక అసలు మతలబు ఏముంటుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కమిషనర్ త్రిలేశ్వరరావు మాత్రము అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తమ దృష్టికి వచ్చిన వెంటనే ముందుగా నోటీసులు ఇచ్చి ఆ తర్వాత చర్యలు చేపడతామన్నారు.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్‌తో ప్రజలకు మేలు



## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

**మధిర, మార్చి 29 (నిఘా న్యూస్):** ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ ప్రజలకు మేలు జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. మధిర బిజెపి కార్యాలయంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక' అనే అంశంపై బిజెపి పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు కోటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ దేశంలో లోక్ సభ,అసెంబ్లీ,స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ఖర్చు తగ్గుతుందన్నారు.ఈ విధానంతో ఆర్థికంగా వృద్ధి చెంది స్థిరమైన పాలన పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు.దీనిపై సమగ్ర అధ్యయనం చేసి కోవిందు కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి,పాపట్ల రమేష్, గడ్డం శ్రీహరి,జి వేణు,చిట్యాల శేషు, మాధవ సాయి, మాదిరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలసిన పెద్ద పంజాణి ఎస్ఐ



**పలమనేరు, మార్చి 29 (నిఘా న్యూస్):** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పెద్దపంజాణి ఎస్ఐ ధనంజయ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతపురం జిల్లా కదిరి నుంచి పెద్దపంజాణి మండల ఎస్ఐగా బదలిపై ఇక్కడికి వచ్చారు.ఇక్కడ ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్న ఆయన మొదటగా ఎమ్మెల్యేను పలమనేరు పట్టణంలోని కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఉగాది వేడుకలకు.. కర్మన్ ఘాట్ ఆలయంలో విస్తృత ఏర్పాట్లు

## ఆలయ ఈఓ ఎన్ లావణ్య



**బాలాపూర్, మార్చ్ 29 (నిఘా న్యూస్):** తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల తాకిడి నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా ఆలయ ఈవో ఎన్ లావణ్య తెలిపారు. ఉగాది సందర్భంగా ప్రత్యేక అభిషేకం, అలంకరణ అనంతరం అర్చన నిర్వహించబడుననీ, సాయంత్రం 6:30 కు ఆలయ వేద పండితులు, అర్చకులచే శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించబడునని ఆమె తెలిపారు. నూతన సంవత్సరాన్నీ పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానానికి వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, ఎండల నుండి ఉపశమనం పొందేందుకు చలువ పందిర్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచామన్నారు. అభిషేకాలు, అర్చనలు, వాహన పూజల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పూజలు నిర్వహించుటకై అర్చకులకు ఆదేశాలు జారి చేశామని తెలిపారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి అదనపు సెక్యూరిటీతో పాటు వాలంటీర్లను వినియోగించుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## ముత్యాలమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం



**పహాడీషరీఫ్, మార్చి 29 (నిఘా న్యూస్):** జల్ పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయం వద్ద ముత్యాలమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవితం గడుపుతున్న మనం విశాల భక్తి భావం ఏర్పరచుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యంజాల అర్జున్, దూడల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బి సిద్ధు, ఎస్.రఘు రెడ్డి, వెంకటేష్ నాయక్, బాబు నాయక్, గంగు నాయక్, వీరేశం విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ నాయక్, భాష శంకర్ అజయ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు



**శామీర్ పేట, మార్చి 29 (నిఘా న్యూస్):** ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేట, తూముకుంటకు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివెంద్రాలు

## పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



**మేడిపల్లి, మార్చి 29 (నిఘా న్యూస్):** ఉగాది పర్వదిన సందర్భంగా ప్రతి సంవత్సరము పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్.వి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివెంద్రాల ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అదే పరంపరలో ఈ సంవత్సరం కూడా ఆదివారం పలు ప్రాంతాల్లో చలివెంద్రాల ప్రారంభోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు, వివిధ కాలనీల కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, చలివేంద్ర ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్ వి ఫౌండేషన్ వారు కోరారు.

## గీతాంజలి స్కూల్లో ఉగాది సంబరాలు



**కూకట్ పల్లి, మార్చి 29 (నిఘా న్యూస్):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## పటాన్ చెరు అభివృద్ధికి పక్కా ప్రణాళిక

### అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**పటాన్చెరు, మార్చి 29 (నిఘా న్యూస్):** శర వేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రణాళికా బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు 12 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన విధి దీపాలను ప్రారంభించారు. అనంతరం 30 లక్షల రూపాయలతో సింఫనీ కాలనీ నుండి చిన్న వాగు వరకు చేపట్టనున్న పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములైనప్పుడే సార్థకత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మల్లేష్ యాదవ్, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

### నీటి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కృతజ్ఞతలు



**గన్నేరువరం, మార్చి 29 (నిఘా న్యూస్):** సాగునీరు అందక పంటలు ఎండుతున్నాయని మండలంలోని పారువెల్ల గ్రామ రైతులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి గాలి పెల్లి నుండి పారువేల్లకు నిరుపయోగంగా ఉన్న డి 4 కెనాల్ ను రెండు లక్షల నిధులతో మరమ్మత్తులు చేయించి నీటి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కే డి సి సి బ్యాంకు డైరెక్టర్ ఆల్వాలకోటి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం గ్రామ రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు నాయకులు బోడా నరసింహ రెడ్డి, చెక్కిళ్ల తిరుపతి, చెన్నడి రాజిరెడ్డి, కట్ట కొమురయ్య, అరె ఎల్లయ్య, అంజయ్య మాట్లాడుతూ పంటలు ఎండకుండా నీటి విడుదలకు కృషి చేయించిన ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చెట్ల కొమ్మల్లో నిఘా నేత్రాలు, పట్టించుకోని అధికారులు



**మల్కాజిగిరి, మార్చి 29 (నిఘా న్యూస్):** నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) గత కొద్ది రోజులుగా నిద్ర పోతున్నాయి. సీసీ కెమెరా లకు అడ్డంగా చెట్ల కొమ్మలు పెరిగి ఉండడంతో ఇక్కడ ఉన్న మూడో కంటికి ఏమీ కనిపించడం లేదని స్థానిక ప్రజలు పెదవి విరుస్తున్నారు. వేలాది రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చెట్ల కొమ్మలు అడ్డుపడటంతో ఇవి అలంకారప్రాయంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు. అనుకోకుండా ఏదైనా దొంగతనం జరిగినా, ఏదైనా ప్రమాదం జరిగినా, చైన్ స్నాచింగ్, బైక్ చోరీలు, హత్యాయత్నం జరిగినా పోలీసులు అగంతకుల సమాచారం కోసం సీసీ కెమెరాలపైనే ఆధారపడ తారు. అలాంటిది గత కొద్ది కాలంగా నేరేడ్ మెట్ లో సీసీ కెమెరాలు చెట్ల కొమ్మలు అల్లుకుని నిరుపయోగంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి, సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించి అవి సక్రమంగా పని చేసేలా చర్య లు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# మధిరలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మధిర, మార్చి 29 (నిఘా న్యూస్)** టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ కేంద్రమైన మధిరలో శనివారం టీడీపీ పట్టణ బాధ్యులు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తిచేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అంబేద్కర్ సర్కిల్, తెలంగాణ తల్లి సర్కిల్, జిలుగువాడు సర్కిల్, తదితరచోట్ల ఎన్టీఆర్ విగ్రహాల వద్ద, పార్టీ కార్యాలయం వద్ద నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం పునాదులపై తెలుగుదేశం పార్టీ అవిర్భవించిందన్నారు. అనంతరం మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ మే నెలలో జరగబోయే మహానాడు తర్వాత తెలంగాణలో స్పష్టమైన రాజకీయ కార్యాచరణ ప్రణాళికతో తెలుగుదేశం పార్టీ ప్రజల ముందుకు వస్తుందని, పార్టీకి చెందిన కేంద్ర మంత్రులతో రాష్ట్ర నాయకత్వం సమన్వయపరుకుని పార్టీని బలోపేతం చేసే దిశగా తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. వేమూరి సునీల్ మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం మొదలు నేటి వరకు టిడిపి ఆరు పర్యాయాలు అధికారంలో వుందని, నాలుగు సార్లు ప్రతిపక్ష పాత్ర నిర్వహించిందన్నారు. దశాబ్దాలుగా ప్రజలను యిబ్బంది పెడుతున్న, బూజు పట్టిన పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, అధికార వికేంద్రీకరణలో భాగంగా మండల వ్యవస్థ ఏర్పాటు, స్థానిక సంస్థలలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు, మహిళలలకు ఆస్థి హక్కు తదితర సాహసోపేత సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మార్నీడి పుల్లారావు, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వంగాల రామకోటి, చావా శివాజీ, గద్దల ప్రకాశరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, పాశం రామనాథం, మేడా వెంకటేశ్వరరావు, వేల్పుల కొండ, యడవల్లి నాగభూషణం, వీరవల్లి కోటేశ్వరరావు, దేవభక్తుని వెంకట్, ములకలపల్లి వినయ్, ఇంటి చంద్రమౌళి, పోతినేని కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాల వద్ద టిడిపి జెండా ఆవిష్కరణలు



### పార్టీ కార్యాలయాల వద్ద కేక్ కటింగ్

**తిరుపతి, మార్చి 29 (నిఘా న్యూస్):** తిరుపతి నగరంలో పలుచోట్లలో ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పోమాలు వేసి కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పోమానులు వేసి ఘనంగా నివాళులర్పించి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తిరుపతి రేణిగుంట మార్గంలోని టిడిపి పార్లమెంట్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తిరుపతిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ కుల సంఘాల నాయకులు టిడిపి మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిమ్మనాయుడు పాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టిడిపి నాయకులు షాప్ చైర్మన్ రవి నాయుడు, బిసి యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అలాగే టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, దంపూరి భాస్కర్ యాదవ్, మహేష్ యాదవ్ ,కృష్ణ యాదవ్, కొండా రామారావు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యవర్గ కార్యదర్శి వెంకట పుష్పావతి మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల్లో ప్రచారం జోరు



- ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు
- పూర్వ ఉపాధ్యాయుల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కీసర, మార్చి 29 (నిఘా న్యూస్):** కీసర మండల్ లోని కరీంగూడా గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పూర్వ ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ ఉపాధ్యాయులు అప్పుడు చదివినటువంటి విద్యార్థులు కలసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కీసర మండలంలోని ఉన్నటువంటి కరీంకూడా గ్రామపంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాల 75 సంవత్సరాల డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ అందరు కలిసి జరుపుకోవడం శుభ పరిణామం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంకు గతంలో పని చేసిన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనడం అదే తరహాలో విద్యార్థులు పాల్గొనడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు చక్కటి కళ ప్రదర్శనలతో వీక్షకులను అల్లరించారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల గురించి ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థుల గురించి చక్కటి ఉదాహరణతో తల్లిదండ్రులకు అర్థమయ్యే పద్ధతిలో తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ స్కూల్లో చదివిన పిల్లలకు మంచి అలవాట్లు మర్యాద, మేదస్సు లాంటివి బాగా ఉంటాయని, ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులకు మానసికంగా బోధన ఉంటుంది కానీ శారీరకంగా ఎలాంటి వ్యాయామం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుతారని ఆయన చక్కటి ఉదాహరణ ఇవ్వడం జరిగింది. రాబోవు రోజుల్లో ఏఐని ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తారని అలాంటి బోధనతో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధిస్తారని మంచి స్థాయిలో ఉంటారని ఆయన అన్నారు. అనంతరం కమిషనర్ భాస్కర్ రెడ్డిని శాలువా కప్పి షీల్డ్ బహుమతిగా ఇచ్చారు. సమ్మేళనంకు వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు భోజన వసతి కల్పించడం జరిగిందని, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన నిర్వాహకులు తెలిపారు.

## అందెల వ్యాఖ్యలపై భగ్గుమన్న గులాబీ శ్రేణులు



- వాట్సాప్ యూనివర్సిటీ పార్టీకి అభివృద్ధి పై అవగాహన లేదని విమర్శలు
- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి

**బాలాపూర్, మార్చ్ 29 (నిఘా న్యూస్):** వాట్సాప్ యూనివర్సిటీ పార్టీకి అభివృద్ధి పై అవగాహన లేకనే, అభివృద్ధి ప్రదాత సబితా ఇంద్రారెడ్డి పై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని మీర్పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. శనివారం మీర్పేట్ లో ఆయన మాట్లాడుతూ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్నుల విషయంలో రాద్ధాంతం చేస్తూ మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా రెడ్డిపై మతితప్పి, అవగాహన రాహిత్యంతో చేసిన కారు కూతలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన అన్నారు. అమావాస్య చంద్రుడిలా అందెల శ్రీరాములు యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని, వాట్సాప్ యూనివర్సిటీ కి అలవాటు పడ్డ ఈ బీజేపీ అంధ భక్తులకు జ్ఞానోదయం కలిగి ప్రజాస్వామ్య పద్ధతిలో మాట్లాడాలని హితువు పలికారు. భవిష్యత్తులో ఇలాంటి చౌక బారు విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. 8 ఎంపీలు గెలిచిన బిజెపి రాష్ట్రానికి బడ్జెట్లో శూన్య హస్తాలుగా మిగిల్చారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, బోక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల పద్మ ,అంజయ్య, అనిల్ కుమార్ యాదవ్, ధనలక్ష్మి, రాజ్ కుమార్, దిండు భూపేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, సిరూర్ బాలరాజ్, మధారి రమేష్, రామిడి నర్సిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్, విజయలక్ష్మి, పంతంగి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు



**ఇల్లందు, మార్చి 29 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం సత్యనారాయణపురంలో జెండావిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు చెలిమల బాబు, దాసరి గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాదును తీర్చిదిద్దారు. ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీ విని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారన్నారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదుగుతుందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, కారు నరసన్న,మైపా బాలరాజు, బాబు చారి, అయ్యోరి నాగరాజు, కందిరవి, బి.నాగేశ్వరరావు, ఉన్నాం భాస్కర్,చుక్కకుల వెంకటేశ్వరాం —వు, దేశవత్ శ్రీ హరి,కొబ్బరి శివ,మాటేలా రత్నాకర్, కడారి నటరాజ్, ముక్కు శ్రీవెద్, దేవరకొండ నవీన్, కామ ప్రణయ్,నాగులు,రాజు, శ్యామ్, బాసాని నవీన్, రమేష్,భాస్కర్ రావు,డి అనిల్ కుమార్, మహేష్, కరాటే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం

### పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పటాన్ చెరు, మార్చ్ 29 (నిఘా న్యూస్):** పటాన్చెరు టౌన్ నందు యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వంగరి అశోక్ కుమార్ టీజేఏసీ కన్వీనర్ విచ్చేసి యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు మంచి పరిణామం ఈ ఎండా కాలంలో ఇటువంటి చలివేంద్రాలను యువజన సంఘాలు యువత ముందుకు వచ్చి ఏర్పాటు చేసి ఈ ఎండా కాలం సమయంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశారు. యువజన వికాస్ సమితి అసోసియేషన్ కార్యవర్గం ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. మిగతా ఆర్గనైజర్స్ సమాజం పైన అవగాహనతో ప్రతి ఒక్కరు ఈ విధంగా ముందుకు వచ్చి తోటి వారికి సహాయం చేసే దృక్పథంతో ముందుకు రావాలని ఈ సందర్భంగా మెట్టు కుమార్ కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగరి అశోక్ కుమార్, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయకుమార్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, ఉపాధ్యక్షులు సతీష్ కుమార, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి షణ్ముఖ, కార్యవర్గ సభ్యులు, కే వెంకటేష్ గౌడ్ ప్రవీణ్ కుమార్, దుర్గేష్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



**రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసి యేట్ డీన్ గా శనివారం డాక్టర్.ఎం. గోవర్ధన్ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.**

*–రాజేంద్రనగర్ మార్చి 29(నిఘా న్యూస్):*



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

- లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలో పారదర్శకంగా జరగాలి
- బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రుణం మంజూరు చేయాలి
- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్

**వరంగల్, మార్చి 29 (నిఘా న్యూస్):** ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు తేదీని పొడిగించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) అధ్యక్షుడు మాదాసి సురేష్ కోరారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ రాజీవ్ వికాసం పథకానికి కావాల్సిన కులము ఆదాయం,నివాసం తదితర సర్టిఫికెట్స్ మీసేవ సర్వర్ డౌన్, వరుసగా సెలవులు రావడంతో సకాలంలో అందక చాలా మంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని కావున ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో అందేలా చూడాలని అన్నారు.గ్రామ సభలు, వార్డు సభల ద్వారానే పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే పూర్తి రాయితీతో రుణాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిస్ జిల్లా నాయకులు మంద నవీన్, వేల్పుగొండ నర్సింగరావు, డిబీఎఫ్ నాయకులు మోరే ఐలయ్య, కదిరిక మల్లేశం,జన్ను రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## నల్లవాగు గురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

**ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతోనే విద్యార్థి మరణం**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అశోక్**



సిర్గాపూర్, మార్చ్ 29 (నిఘా న్యూస్): నారాయణఖేడ్ నియోజకవర్గం నల్లవాగు గురుకులం విద్యార్థి మరణపట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అశోక్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. విద్యార్థి నిర్లక్ష్యం పట్ల వార్డెన్, ప్రిన్సిపాల్ హెల్త్ అసిస్టెంట్ నిర్లక్ష్యాన్ని నేతలు తప్పు పట్టారు. ఇప్పటికైనా నల్లవాగు గురుకులం బాగుపడాలంటే అక్కడున్న ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఒకవేళ అధికారులు స్పందించక పోతే ఛలో గురుకులాన్ని చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులకు ఉద్యోగం కల్పించాలని వారికి ఎక్స్ 50 లక్షలు ఇవ్వాలని వారింట్లో ఉద్యోగం కల్పించాలని ఇలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్ లింగం గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు పోటీలు

**హాజరైన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 29 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లిలోని గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పలువురు ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కరాటేలో గెలుపొందిన వారికీ మెడల్స్, అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తెలంగాణ కరాటే అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సీయూ విద్యార్థులపై..
# పోలీసుల జులుం

- స్పృహతప్పి పడిపోయిన విద్యార్థులు
- ఎట్టకేలకు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**శేరిలింగంపల్లి, మార్చి 29 (నిఘా న్యూస్):** అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు యూనివర్సిటీ భూములపై, నిరసన తెలియజేసిన విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటి స్టూడెంట్స్ యూనియన్ తీవ్రంగా స్పందించింది. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయడమే కాకుండా, దివాళా లోటును పూడ్చుకోవడానికి హెచ్‌సీయూ భూములపై కన్నువేసి వాటిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాడని స్టూడెంట్స్ యూనియన్ ఆరోపించింది.

ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ రెడ్డి విద్యార్థులను గుంట నక్కలుగా అభివర్ణించడాన్ని తీవ్రంగా ఖండించింది. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, వెంటనే విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో రేవంత్ ఇంటిని ముట్టడించి గుణపాఠం చెప్తామని హెచ్చరిక జారీ చేశారు.

మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తూ అసెంబ్లీని, మీడియాను తప్పుదోవ పట్టిస్తున్నారని, 2,300 ఎకరాల అటవీ భూమి ఉంటే, యూనివర్సిటి వచ్చి ఫుట్బాల్ ఆడిన రేవంత్ కి కళ్ళు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇవ్వాళ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయాలని స్టూడెంట్స్ యూనియన్ పిలుపునిస్తే, రేవంత్ పోలీసులను పంపించి శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులను చుట్టుముట్టి దాడులు చేశారు. విద్యార్థినిలు అని కూడా చూడకుండా నెట్టివేశారు. మొదట మెయిన్ గేటు దగ్గర దిష్టి బొమ్మ దహనం చెయ్యడానికి ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు నెట్టివేయడతో హై టెన్షన్ నెలకొంది. కొంతమంది విద్యార్థులు స్పృహ తప్పి పడిపోగా కొంతమందికి గాయాలయ్యాయి. రేవంత్ పంపిన పోలీసులు ఎన్ని కుటిల ప్రయత్నాలు కూడా, యూనివర్సిటీ విద్యార్థులు ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా సమిష్టి ఐక్యతతో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు ఉమేష్ అంబేద్కర్, కార్యదర్శి నిహాద్, ఉపాధ్యక్షుడు ఆకాష్, సహాయ కార్యదర్శి త్రివేణి తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యాలయానికి రాని మున్సిపల్ కమిషనర్

**హాజరు వివరాల కోసం సహ చట్టం దరఖాస్తు**

**బీజేపీ బడంగ్పేట్ అధ్యక్షులు రాళ్లగూడెం**



బాలాపూర్, మార్చ్ 29 (నిఘా న్యూస్): బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య వైఖరి కార్పొరేషన్ ప్రజలకు శాపంగా మారిందని భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ప్రజల కష్టాలను పట్టించుకొని, వాటికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఉన్న బడంగ్పేట్ కమిషనర్ కార్యాలయంలో హాజరు కాకపోవడం, అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజా వ్యతిరేకంగా మారిందని ఆయన విమర్శించారు. ఎన్నో సమస్యలతో మున్సిపల్ కార్యాలయాన్ని ఆశ్రయించే ప్రజలు కమిషనర్‌ను కలవలేక, సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక సతమత మౌతున్నారని అన్నారు. ఈ వ్యవహారంపై కమీషనర్ హాజరు వివరాలను సమాచార చట్టం ద్వారా కోరినట్లు తెలిపారు. స్థానిక సంస్థలపై అధికారం చలాయించే, అధికారుల నిర్లక్ష్య వైఖరిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కమిషనర్ కార్యాలయంలో అందుబాటులోకి వచ్చి ప్రజల సమస్యలు తీర్చాలని, లేదంటే పెద్ద ఎత్తున బీజేపీ పార్టీ ప్రజా ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ సైదులు, మధుసూదనాచారి, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తంటికొండ దేవస్థాన అభివృద్ధికి టిటిడి నిధులు

- మూలవిరాట్ ను కదపకుండా ఆలయం మొత్తం రాతి కట్టడం
- జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ



**గోకవరం, మార్చి 29 (నిఘా న్యూస్):** తంటి కొండ దేవస్థానంపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి నిజ దర్శనం నేను కళ్లారా చూశానని జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. తంటికొండ దేవస్థానం అభివృద్ధికై తిరుపతి దేవస్థాన సిబ్బందిని స్వయంగా తంటికొండకు తీసుకొచ్చిన ఎమ్మెల్యే నెహ్రూ. తిరుపతి దేవస్థాన టెక్నికల్ సిబ్బందికి తంటికొండ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను ఎమ్మెల్యే నెహ్రూ వివరించడం జరిగింది. మూలవిరాట్ ను కదపకుండా ఆలయం మొత్తం రాతి కట్టడంతో నిర్మాణం చేసినట్లయితే చిరస్థాయిగా, చెక్కు చెదరకుండా దేవస్థానం ఉంటుందన్నారు. ఇదే విషయంపై టిటిడి బోర్డు సమావేశంలో చర్చించి తగినన్ని నిధులు తీసుకు రావడానికి నా వంతు కృషి పూర్తిగా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇదివరకే 2 కోట్ల 75 లక్షలు తంటి కొండకు కేటాయించడం జరిగిందని, ఆలయ అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. తిరుపతి దేవస్థానం సిబ్బందికి తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్ధిరెడ్డి అచ్చన్నదొర ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వాగతం పలికారు.



## పోర్టును సందర్శించిన అమెరికా బృందం

**విశాఖపట్నం, మార్చి 29 (నిఘా న్యూస్):** విశాఖ పోర్టును అమెరికా ప్రతినిధి బృందం శనివారం సందర్శించింది. యునైటెడ్ స్టేట్స్ నేవీ కెప్టెన్ అలన్ ఎం. బేకర్ నేతృత్వంలోని అమెరికా ప్రతినిధి బృందానికి పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దుబే సాదర స్వాగతం పలికారు. విశాఖపట్నం పోర్టులో అందుబాటులో ఉన్న విభిన్న మౌలిక సదుపాయాలు కార్గో నిర్వహణ సామర్థ్యాలు ఆధునీకరణను వివరించారు.

## ఎస్వీ గోసంరక్షణ శాలలో దారుణం

**రైలు ఢీ కొని ఆవు మృతి**

**గోవిందా నీ గోవుల గతి చూడవయ్యా**

**ఆందోళన వ్యక్తపరిచిన పలువురు భక్తులు**



**తిరుపతి, మార్చి 29(నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్వీ గోసంరక్షణ శాలలో దారుణం చోటు చేసుకుంది. శ్రీవారి భక్తుడు ఒకరు సమర్పించిన చూడితో ఉండి త్వరలో బిడ్డకు జన్మ ఇవ్వబోతున్న సాహివాల్ జాతి ఆవు రైల్వే ట్రాక్ పైన దుర్మరణం పాలయ్యింది. నిన్న పలమనేరు నుండి 8 ఆవులను ఎస్వీ గోశాల, తిరుపతికి తీసుకురాగా అందులో ఒక గోవు గేటు బయటకి వెళ్లిపోవడంతో తిరుపతి అగ్రికల్చర్ యూనివర్సిటీ బ్యాక్ సైడ్ రైల్వే ట్రాక్ పై రైలు ప్రమాదంలో దుర్మరణం చెందింది. టీటీడీ గోశాల నిర్వాహకుడు సిహెచ్ శ్రీనివాసులు, వెటర్నరీ అధికారి లేక పోవడంతో ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహించిన అటవీ శాఖ డియఫ్ ఓ నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన చోటుచేసుకుంది. అందువల్ల వెంటనే ఈ దారుణానికి కారణమైన వారందరినీ వెంటనే సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలి.

## డీఎంకే నేతల మద్దతు కోరిన బీసీ సంఘం

- తెలంగాణ అసెంబ్లీ తీర్మానాన్ని పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్
- ఏప్రిల్ 2న న్యూఢిల్లీలో బీసీ సంఘం నేతల ధర్నా




**న్యూఢిల్లీ, మార్చ్ 29 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా జాతియ జన గణనలో బీసీ కులగణన చేపట్టాలని అలాగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, రాజకీయ రంగంలో 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో తీసిన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తు, ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగే బీసీల పోరు గర్జన కార్యక్రమానికి హాజరు కావాలని డీఎంకే పార్టీ కీలక నేత రాజ్యసభ సభ్యులు పి విల్సన్‌ను బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ బీసీ, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని సౌత్ ఎవెన్యూ నివాసంలో విల్సన్‌ను బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధుల బృందం కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లోనే బీసీ బిల్లు పెట్టి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో పెంచిన రిజర్వేషన్ల బిల్లును తక్షణమే పార్లమెంట్లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి వచ్చేనెల ఏప్రిల్ రెండో తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో బీసీల పోరుగర్జన పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తు న్నామని, మీరు ఆందోళనకు మద్దతుగా రాజ్యసభలో ప్రతిపక్ష నేతను కోరారు. తమిళనాడు తరహాలో తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టే విధంగా తాము మద్దతుగా ఉండాలని ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు ఏప్రిల్ రెండున ఢిల్లీలో జరిగే బీసీల ఆందోళనకు మద్దతుగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. బీసీ బిల్లు ఆమోదించే వరకు కేంద్ర ప్రభుత్వాన్ని వదిలేది లేదని, బీసీల హక్కుల కోసం ఢిల్లీ కేంద్రంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని విక్రమ్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన సభకు డీఎంకే పార్టీ అండగా నిలవాలని కోరారు.

## సమస్యలు తీర్చని ప్రభుత్వాలపై ప్రజలు తిరుగబడతారు

- పన్నులు తగ్గించకుంటే ఉద్యమం తప్పదు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి






**బాలాపూర్, మార్చ్ 29 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే ప్రభుత్వాలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని చేవెళ్ల ఎంపీ, విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఇంటి పన్నులు తగ్గించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌లకు నిధులు ఇస్తుందని, కార్పొరశన్లలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఏమీ లేవని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను విక్రయించి దోచుకొని, రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి పోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల పేరుతో 4వందల దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ లేదని ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బాధపడుతున్నారని మీర్పేట్‌లో పెంచిన పన్నులను తగ్గించాలని, లేనియెడల ముఖ్యమంత్రికి ఉత్తరం రాస్తానని అన్నారు. తగ్గించేవరకు ప్రజలకు అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో మాజీ బీసీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేంద్ర గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, ఆల్ ఇండియా బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్లు ముఖ్య అతిథులుగా పాల్గొని అధిక పన్నులతో మీర్పేట్ ప్రజల నడ్డి విరుస్తున్న భారాన్ని తగ్గించాలని, లేనియెడల ఉద్యమం చేపడుతామని ప్రభుత్వం హెచ్చరించారు. గత మూడు రోజుల నుండి నిరాహార చేస్తున్న అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు నాయకులకు బోక్క నరసింహ రెడ్డి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ నిరాహార దీక్షలో బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ జనరల్ సెక్రెటరీ గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, కొంద్రు గౌరీ శంకర్, జ్యోతి కిషోర్, నీలా రవి నాయక్, ఇంద్రావత్ రవి నాయక్, విజయలక్ష్మి రాజు, అరుణ ప్రభాకర్ రెడ్డి బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com